
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు : 14

2 లో..



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

# పెండ్లిపాకల రిజర్వాయర్ పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్



## వర్షాలతో దెబ్బతిన్న నిర్మాణాల పునరుద్ధరణకు ఆదేశాలు

**కొండమల్లేపల్లి, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలో ఇటీవల భారీ వర్షాల ప్రభావంతో పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) కింద దెబ్బతిన్న నిర్మాణాలన్నింటిని త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా?త్రిపాఠి రిజర్వాయ ర్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు రిజర్వాయర్ వద్ద మొదటి వీయర్ నుంచి ఐదో వీయర్ వరకు కాలినడకన పర్యటించారు. వర్షాల కారణంగా తెగిపోయిన కాలువలు, కట్ట, రహదారులు, చెరువు బాటలు వంటి కీలక స్థానాలను పరిశీలించి అధికారులు వివరాలు అందించారు. వర్షాల ...మిగతా 2లో

## తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**ఆలేరు ,నవంబర్ 15 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల తాసిల్దార్ కార్యాలయం శనివారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్ క్యాంపనింగును పరిశీలించి బి ఎల్ ఓ మరియు సూపర్వైజర్లకు అప్పజెప్పిన పనులను పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజ నేయులు, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్వ చందర్రావు, ాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు, నవంబర్ 15 ( ప్రజాజ్యోతి)**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఉత్తీర్ణత సాధించేల చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం లో మధ్యాహ్నం భోజనం కింద విద్యార్థులకు ఇచ్చే భోజనం మెనూ ను, ఉపాధ్యాయుల రిజిస్టర్ పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే హారంలో సరిపడా పప్పు కూరగాయలు ఎక్కువగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు...మిగతా 2లో



## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఏకాదశి లక్ష పుష్పార్చన



**యాదగిరిగుట్ట నవంబర్15(ప్రజా జ్యోతి)**

శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు....

# పిల్లల అస్వస్థత ఘటనపై ఎమ్మెల్యే సమీక్ష

## దేవుని దయవల్ల పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది

2 లో..



# పెండ్లిపాకల రిజర్వాయర్ పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్







(మొదటి పేజీ తరువాయి)

### సమయంలో తండాల ఖాళీ:

పెండ్లిపాకల రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో, పేర్వాల రిజర్వాయర్ కూడా పొంగిప్రవహించడంతో హీర్యా, సింగ్యా తండాలకు మునక ప్రమాదం ఏర్పడిన సంగతి కలెక్టర్ గుర్తుచేశారు. అప్పట్లో తీసుకున్న తక్షణ తరలింపు చర్యలను అధికారులు వివరించారు.

### ఎఫ్‌డీఆర్ కింద ప్రతిపాదనలు:

వర్షాలకు దెబ్బతిన్న నిర్మాణాల పునరుద్ధరణ కోసం ఎఫ్‌డీఆర్ కింద ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసి పంపినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కట్ట పరిస్థితి, రిజర్వాయర్ స్థిరీకరణ, భవిష్యత్‌లో సామర్థ్యం పెంపు వల్ల ఏర్పడే ప్రభావంపై సాంకేతిక వివరాలు అందించారు.

### సామర్థ్యం పెంపు ప్రభావం:

ప్రస్తుతం రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 0.54 టీఎంసీలు మాత్రమే ఉండగా, ప్రాజెక్ట్ విస్తరణతో దీన్ని 2.2 టీఎంసీలకు పెంచే అవకాశం ఉందని తెలిపారు. అయితే సామర్థ్యం పెంపుతో హీర్యా, గుడి, పత్యా, కారోబార్ తండాలు మునక విస్తీర్ణంలోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

### భూసేకరణ పురోగతి:

ప్రాజెక్టు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ?1204 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. మొత్తం 2771 ఎకరాల్లో 1917 ఎకరాల భూసేకరణ పూర్తయింది. మిగతా 854 ఎకరాలకు అవార్డులు పాస్ అయినప్పటికీ పరిహారం చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రాజెక్టు పూర్తయితే నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు.

కలెక్టర్ పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్‌డీవో రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఈ భద్రు, ఈఈ నెహ్రూ, డీఈ రాములు, ఏఈఈ భాస్కర్‌రావు, శ్రవణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి.

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**





(మొదటి పేజీ తరువాయి)

తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి వాలిబాల్ ఆడారు. విద్యార్థుల క్లాస్ రూమును పరిశీలించి ఎంతమంది విద్యార్థులు వచ్చారు ఎంతమంది రాలేదు అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి పిలిపించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. మూడు నుండి ఐదు మంది విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేల ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చెప్పే టీచర్స్ కి వార్షిక పరీక్షల వరకు అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చారు. పాఠశాలలో కీర్తి కుమార్ అనే విద్యార్థి కలెక్టర్ సార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని ధైర్యంగా అడిగిన వెంటనే సంబంధిత ఎంపీడీవో ఇందిరతో మాట్లాడి విచారించగా వాళ్లకు స్థలం లేదు ఎల్ టు లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తెలుసుకొని విద్యార్థికి వివరించారు. విద్యార్థి ధైర్యాన్ని మెచ్చుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , వంట కార్మికురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా,నవంబర్15(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణంలోని శ్రీ శ్లోక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా రాజకీయ నాయకులుగా వ్యవహరించి సుపరిపాలన నిర్వహించుకున్నారు.ఎమ్మెల్యే గా సిహెచ్.శాన్విక,కలెక్టర్ పి.శ్రీజ, జాయింట్ కలెక్టర్ పి లాస్య, డీఈవో ఆర్ అశ్విత్, ఎంఈఓ ఆర్ అక్షిత్ ప్రధానోపాధ్యాయులు గా గ్రేసి లు వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కుకడాల ఆంజనేయులు మాట్లాడుతూ ఒక్కరోజు సుపరిపాలన వ్యవహరించిన విద్యార్థులు నిజజీవితంలో పట్టుదలతో క్రమశిక్షణ విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్,కుకడాల నరేష్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లల అశ్వస్వత ఘటనపై ఎమ్మెల్యే సమీక్ష

**దేవుని దయవల్ల పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది**

**ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా**

**వైద్యులు అప్రమత్తంగా ఉండాలి**

**పిల్లల అశ్వస్వతకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపడతాం**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

**నాగార్జునసాగర్ నవంబర్ 15 ప్రజా జ్యోతి**

పిల్లల అశ్వస్వతకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపడతామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి శనివారం అన్నారు, నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఏరియా కమల నెహ్రూ ప్రభుత్వ దావకానలో శుక్రవారం రాత్రి వైద్యం వికటించి 12 మంది చిన్నారులు,అశ్వస్వతకు గురయ్యారు,ఈ సంఘటన తెలుసుకున్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, హుటాహుటిన ఏరియా ప్రభుత్వ దావకానకు చేరుకొని చిన్నారుల ఆరోగ్యం గురించి వైద్యులు పిల్లల తల్లిదండ్రులను, అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుని దయవల్ల పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది, మరోసారి దావఖానాలో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని వైద్యులకు సూచించారు, సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు రేపటి లోగా పూర్తి నివేదిక



అందజేయాలని అధికారులను ఆదేశించారు.దవఖానకు వచ్చే రోగుల పట్ల అంకితభావంతో పనిచేయాలని,నిర్లక్ష్యం వల్ల ప్రాణహాని జరిగే అవకాశం ఉందని అన్నారు,ఆ తరువాతరికార్డులను,బయోమెట్రిక్ మిషన్ లను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు,ఓబీసీ నాయకులు ఉంగరాల శ్రీను,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ,ఆదాసు విక్రమ్,దావకాన సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# కస్తూరిబా గాంధీ పాఠశాలకు కంప్యూటర్ మానిటర్స్ బహుకరణ

**హాలియా,నవంబర్15(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సాయం అందించాలనే ఉద్దేశంతో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ కస్తూరిబా గాంధీ పాఠశాలకు కంప్యూటర్ మానిటర్స్ శనివారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు కంప్యూటర్ తో ముడిపడి ఉందని కంప్యూటర్ పట్ల జ్ఞానం పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతో ఏకే ఫౌండేషన్,విద్యాధన్ ఫౌండేషన్, అచెరాన్ సాఫ్ట్ వేర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో కస్తూరిబా గాంధీ పాఠశాలకు 15 మానిటర్స్ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినట్లయితే విద్యార్థులు %శ్రీ%సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని చెప్పారు.



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కూకడాల హైమావతి, ఉపాధ్యాయులు,విద్యేదన్ ఫౌండేషన్,మెంబర్స్,ఆశిష్,వాగ్దేవి, తనిష్కా,మనేమ్ కలకోటి రావుల రాము యాదవ్ శేఖర్ గౌడ్,గంగుల అంజి యాదవ్,బొమ్మిశెట్టి రామలింగయ్య,పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య.



**ఆలేరు ,నవంబర్ 15 ( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన లబ్ధిదారులకు మొదటి విడతలో టెక్నికల్ ఇష్యు వల్ల ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం వారి నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎజాస్, ఎమ్మెస్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ అశోక్, పట్టణ అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి దూసరి మురళి,భాస్కర్ రామస్వామి సిద్ధులు సాయిరాం షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల నవంబర్ 15 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని వివిధ గ్రామాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మండలంలోని నిరుపేద కుటుంబాలకు అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో గుండాల మండలం లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వం నుండి వచ్చిన పట్టాలను అందుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు



ఏలూరి రామ్ రెడ్డి, పిఎసిసి చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మాజీ ఎంపిటిసి కేమిడి రవికుమార్, పొడిచెట్టి వెంకన్న, ఇమ్మడి దశరథ, ఆకుల ఆంజనేయులు,హౌసింగ్ అయి కావ్య, మండల సెక్రెటరీ దయాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జర్నలిస్టులు

**గుండాల నవంబర్ 15 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కమ్మంపాటి ప్రశాంత్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గుండాల ప్రధాన కార్యదర్శి సూదగాని హరికృష్ణ గౌడ్ ఈ కార్యక్రమంలో గుండాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంధ్రప్రభ విలేకరి సిరిపురం దశరథ ప్రెస్ క్లబ్



వ్యవస్థాపక అధ్యక్షులు మన తెలంగాణ విలేకరి ఆవుల సురేందర్ సూర్య పత్రిక విలేకరి దాసగాని చంద్రయ్య గౌడ్ నేడు దినపత్రిక విలేఖరి పసునూరి సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## లోక్ అదాలత్ ద్వారా సాధ్యమైనంత వరకు కేసుల పరిష్కారం

## యాదాద్రి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

## న్యాయ మూర్తి న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత

**భువనగిరి,నవంబర్ (15ప్రజాజ్యోతి)**

శనివారం అనగా 15వ తేది రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను యాదాద్రి,భువనగిరి జిల్లా వ్యాప్తంగా,అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం,10.00 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించ బడింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను భువనగిరిలోని జిల్లా కోర్టు ప్రాంగణములో,జిల్లా ప్రధాన న్యాయమూర్తి,అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు కేసుల పరిష్కారముతో ప్రారం భించారు. కోర్టు ఆవరణలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి తమ కేసులను పరిష్కరిం చుకోవటానికి వచ్చిన, కక్షిదారులకు తగిన సూచనలు,న్యాయ సలహాలు ఇవ్వటానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయడమైనదని తెలిపి,లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణం లో ఉండటమే కాకుండా,సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు,ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని,రాజీయే రాజ మార్గమని, జిల్లా మొత్తంగా,8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటుచే యదమైనదని,కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ,న్యాయ మూర్తులు, న్యాయ వాదులు,పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి. మాధవిలత,మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా,పోక్సో కోర్ట్ ప్రత్యేక అదనపు,జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లె, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ జి.స్వాతి, ప్రభుత్వ న్యాయ వాదులు,ఎ పి పి ఒలు సౌజన్య,చంద్రశేఖర్,భువనగిరి న్యాయవాదుల సంఘం, అధ్యక్షులు,వి వి గౌడ్ కార్యదర్శి బొల్లేపల్లి కుమార్ కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి మరియు,సభ్యులు,లోక్ అదాలత్ సభ్యులు కె గోపాల్ రావు,రాజశేఖర్ రెడ్డి,మట్ట వెంకటేశం,కక్షిదారులు పోలీసు యంత్రాంగం,కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 1181 క్రిమినల్ కేసులు,2 సివిల్ కేసులు, సైబర్ క్రైమ్ ప్రి లిటిగేషన్ కేసులు 16 కేసులను, మొత్తం 1199 కేసులు పరిష్క రించబడ్డాయని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేగటి వెంకటేశుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మందుల సామెల్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేష్ కు పుష్ప గుచ్చం అందించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్లు జీవించాలని గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల



వెంకన్న,జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, రేగటి రవి, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, తప్పట్ల శంకర్, దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, సుమన్, బొంకూరి రంజిత్, నాగయ్య, గంగరాజు, తదితరులు ఉన్నారు.

# పత్తిలో తేమ శాతం ను 12 కు పెంచాలి .. మార్కెట్ చైర్మన్ వెంకటయ్య



**చౌటుప్పల్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :**

పత్తి పంట ప్రేమ శాతం ఏడు నుంచి 12 శాతానికి పెంచాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. శనివారం జరిగిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి తీర్మానాలు చేశారు. ప్రేమ శాతం ఏడుగ నిర్ణయించడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తేమ శాతం 12 కు పెంచాలని, ఖాళీగా ఉన్న షట్టర్ మడిగలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ కమిషనర్ ను కోరుతూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ముత్యాల నాగరాజు, వెలిమినేడు సింగిల్ బిండో చైర్మన్ రఘుమా రెడ్డి, మార్కెట్ కార్యదర్శి వి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం : మార్కెట్ చైర్మన్ వెంకటయ్య



**చౌటుప్పల్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.



మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ తో కలిసి శనివారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ముత్యాల నాగరాజు, నితీష్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు బాలమణి మాధవరెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, మునుకుంట్ల నరసింహా గౌడ్, మాజీ వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కోర్టు కేసులలో రాజీమార్గమే రాజమార్గం

**జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి**

**చౌటుప్పల్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :**

కోర్టు కేసుల విషయంలో రాజీ మార్గమే రాజమార్గమని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. చౌటుప్పల్ కోర్టులో శనివారం జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి ఆధ్వర్యంలో స్పెషల్ మెగా లోక్ అదాలత్ ఘనంగా నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం లో పెద్దఎత్తున కక్షి దారులు పాల్గొని వివిధ రకాల కేసు లను రాజీవ్ మార్గంలో పరిష్కరించుకున్నారు. కోర్టు కేసుల వల్ల ఒకరిపై మరోకరికి కక్షలు పెరగడంతో పాటు సమయం, డబ్బులు వృధా అవుతాయని, మానసిక ఆందోళన కలుగుతుందని, కక్షిదారులు వాస్తవాలను గుర్తించి రాజీ మార్గంలో తమ కేసులను పరిష్కరించుకోవాలని జడ్జి మహతి వైష్ణవి సూచించారు. న్యాయవాదులు కూడా కక్షిదారులకు వాస్తవాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో భారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, జనరల్ సెక్రటరీ పడమటి మహిపాల్ రెడ్డి, పీపీ కాజా మోహినుద్ధిన్, జీపీ మాక్తల నర్సింహా గౌడ్, న్యాయవాదులు తాడూరి పరమేష్, జక్కర్తి శేఖర్, డి శ్రీశైలం, జి రవీందర్, రాఘవేంద్ర, జంగయ్య, బడుగు శ్రీకాంత్, పి పరమేష్, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై కోర్ట్ ల్లో నిత్యం ప్రత్యేక లోక్ అదాలత్

## దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారానికి మార్గం సుగమం

## -ఏ డి జె చంద్రశేఖర్ రావు

**మిర్యాలగూడ, నవంబర్ 15,( ప్రజాజ్యోతి ):**



దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ ఇకపై ప్రతిరోజు కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తారని మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా జడ్జ్ కె వి చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయపు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని ధనాన్ని వృధా చేసుకుంటున్న తరుణంలో పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా కక్షి దారులు, ఫిర్యాదుదారులు పరస్పరం చర్చించి రాజీమార్గంలో దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేసిందే లోక్ అదాలత్ అని అన్నారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలకు రెండు సివిల్, 20 క్రిమినల్,528 డిడి, పెట్టి కేసులు పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు. మోటార్ వెహికల్ యాక్ట్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆంగోత్ లచ్చిరాం రూ 5 లక్షల క్లైమ్ చేస్తూ కేసు వేయగా, ఇరు వర్గాలు రాజీ పడి 2.35 లక్షలకు పరిష్కారం చేసుకున్నారు. ఇలాంటి కేసులను ఆదర్శంగా తీసుకొని రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా పరిష్కార మార్గాలు ఉంటాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పవన్ కుమార్, రెండవ జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు దీపారాణి, సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఏ భూపతి రెడ్డి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ మేడి మహేశ్వరి, రూరల్ సీఐ పి యన్ డి ప్రసాద్, ఎస్సైలు ఎం లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు విద్యుత్ అంతరాయం



**తుంగతుర్తి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 9:30 మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలను నిలిపివేస్తున్నట్లు శనివారం ఏఈ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగులేదు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో నవీన్ యాదవ్ గెలుపే నిదర్శనం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకే పట్టం**

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్**

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15, (ప్రజాజ్యోతి) : తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు నిదర్శనంగానే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు ఫలితం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఈ ఫలితంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగు లేదని ప్రజలు స్పష్టం చేశారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి ని జక్కలి ఐలయ్య యాదవ్ కలిసి షాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజా పాలనను జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ద్వారా ప్రజలు ఆమోదించారని తెలిపారు. ప్రజామోద పాలన వల్లనే



రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని తెలిపారు.

# నర్సింహపురం బ్రిడ్జిపై లక్ష దీపోత్సవ వేడుకలు...





**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.....**

**మోతె నవంబర్15(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో కార్తీక మాసం ప్రత్యేకోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం పాలేరు వాగు బ్రిడ్జి పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ అనంత రామలింగేశ్వర సీతారామంజనేయ దేవాలయ చైర్మన్ కొండ లక్షయ్య,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతుఅందరూ కలిసి సంప్రదాయాన్ని అట్టహాసంగా ఆచరించారు. ఉదయం గ్రామదేవతలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం సూర్యాస్తమయం తరువాత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నల్లని రాత్రికి వెలుగులు నింపేలా దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా పాలేరు వాగు తీరం మొత్తం చిన్నచిన్న దీపాలతో వెలుగుల హారంగా మారి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, పంటలు బాగా పండాలని గ్రామస్తులు కోరుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ “కార్తీక మాసంలో వాగు వద్ద దీపాలు వెలిగించడం మా తరం తరాలుగా వస్తున్న సంప్రదాయం. ప్రతి సంవత్సరం చేస్తున్నప్పటికీ, ఈసారి గ్రామ మహిళల ఉత్సాహంతో లక్ష దీపాలకు పైగా వెలిగించగలిగాం. ఇది గ్రామ ఏకత్వానికి నిదర్శనం” అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేదోసపాటి గోపాల్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,మాజీ జడ్పీటిసి శీలం సైదులు ,సోమేశ్వర రావు,నాగేశ్వర్ రావు,కొండ శ్రీధర్ రావు,కొండ అరవింద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సునితమ్మ,అశోక్ రెడ్డి, నాలుగు గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు...

# ఒక్క నిర్దోషి ని కూడా శిక్షింపరాదు

## -జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాజి

**హుజూర్ నగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

వందమంది దోషులు శిక్ష నుండి తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింప పడకూడదనేది సహజ న్యాయ సూత్రమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిందారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి దోషా కాదా అని తేల్చడానికి సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియను కొనసాగించవలసి ఉంటుందనీ అందువల్ల న్యాయస్థానంలో కేసులలో తీర్పులు వెలవడడానికి కాలయాపన జరుగుతుందని వారు తెలిపారు. ఒక వ్యక్తి మీద నిందారోపణ రుజువైతే తప్ప శిక్షించడం సాధ్యం కాదన్నారు. ఏడాదికి ఏడాది కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటం అందుకు అనుగుణంగా జడ్జీల సంఖ్య న్యాయ శాఖ సిబ్బంది సంఖ్య పెరగకపోవడం కూడా పెండింగ్ కేసుల భారం పెరగడానికి ముఖ్య కారణమైందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి త్వరితగతిన సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లే శరణ్యమన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడడం మూలంగా కక్షిదారుల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటుగా కక్షిదారుల మధ్య కక్షలు కార్పన్యాలు వైదొలగి స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. అలాగే కేసును కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారుడు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడం మూలంగా తిరిగి పొందవచ్చునన్నారు. అలాగే రాజీపడిన కేసులలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని లోక్ అదాలత్ తీర్పే అంతిమమైన తీర్పుని న్యాయమూర్తులు వివరించారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం 43 క్రిమినల్ కేసులు,01 సివిల్ కేసులు రాజీ కాగా వాటిని కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పులు వెలువరించారు. అలాగే వివిధ కేసులలో నిందితులు న్యాయమూర్తుల ఎదుట తమ తమ నేరాలను అంగీకరించడంతో 1,78,100 రూపాయలను జరిమానా గా విధించి అట్టి జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, శ్రీను నాయక్, పిడమర్తి చంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, రామినేని వెంకటేష్, భూక్య నాగేశ్వరరావు, వట్టికూటి అంజయ్య, అడవి రాముడు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







యాదగిరిగుట్ట నవంబర్15(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. శనివారం రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కార్యాలయంలో 113 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, 216 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు...

# గౌరవ అధ్యక్షుడిని సన్మానించిన యాదవ సంఘం నాయకులు



హాలియా,నవంబర్15(ప్రజాజ్యోతి)

నల్లగొండ జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులుగా నియమితులైన రావుల చిన్న బిక్షం యాదవ్ ను హాలియా ఆర్ అండ్ బి అతిథి గృహంలో పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్,రావుల రాంబాబు యాదవ్,పిల్లి ఆంజనేయులు యాదవ్,చిలకల కాశీ యాదవ్, బూడిద గోవింద్ యాదవ్,పంగా లక్ష్మణ్ యాదవ్,కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్,పిల్లి వెంకట యాదవ్,గంధం రామయ్య యాదవ్,తొడందల రాజశేఖర్ యాదవ్,సంద్ర కొండలు యాదవ్, కట్టెబోయిన మల్లేష్ యాదవ్, రావుల వెంకటేశ్వర్లు,ఎల్లాల బాలకృష్ణ యాదవ్,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

**- లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు**

రామన్నపేట, నవంబర్ 15 ప్రజా జ్యోతి



రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హాల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు. అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అద్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 100 కేజీ ల బియ్యం అందించిన ఈ.ఎల్.వి ఫౌండేషన్

**లక్షల్లో వైద్యం ఖర్చులు, ఉన్న భూమి మరియు జీవనోపాధికి ఉన్న మేకలు అమ్మిన దక్కని యాలాద్రి**

చండూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

చండూరు మండలం చామలపల్లి గ్రామంలో కలకొండ యాలాద్రి , యాదమ్మ,భార్య భర్తలు ఇద్దరు ఒకేసారి అనారోగ్యనికి గురయ్యారు వారి వైద్యం ఖర్చులకోసం వారికి ఉన్న భూమి మరియు జీవనోపాధి కోసం కోన్న మేకలు కూడా అమ్మి , లక్షలతో కూడిన వైద్యం చేయించిన దక్కని ప్రాణం చివరి కి కలకొండ యాలాద్రి అనారోగ్యంతో మరణించాడు ఈ వార్త తెలిసిన ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్, డైరెక్టర్ అశోక్ చలించి ఫండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటల్ బియ్యం తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఇంక ముందు ఈ.ఎల్.వి ఫౌండేషన్ మీకోసం ఆరోగ్యం, విద్య, ఉద్యోగ ఉపాధి ఫౌండేషన్ లక్ష్యం అని, పేద ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. నారపాక అంజి, ఆకుల రాములు, గుండెల శ్రవణ్, ఈ కార్యక్రమంలో కలకొండ రాములు, సైదులు, భిక్షం జిల్లా పెద్దలు, మంగళంపల్లి శేఖర్, గుండెల యేసు, భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాఏరా నాజ్ జన్మదిన వేడుకలు

భువనగిరి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

యువజన కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ అహ్మద్,బబ్బు కూతురు నాఏరా,నాజ్ 2వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ నాఏరా నాజ్ వారి కుటుంబ సభ్యులు అష్ట ఐశ్వర్యాలతో సుఖ,సంతోషాలతో,నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా దీవించారు. అలాగే ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో జైన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కార్తీక దీపారాధన

యాదగిరిగుట్ట నవంబర్ 15(ప్రజా జ్యోతి):

కార్తీక మాసము ఏకాదశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్టలో శనివారం కార్తీక దీపారాధన మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శివాలయములో జరిగిన దీపారాధన కార్యక్రమంలో టెంపుల్ ఈవో ఐఏఎస్ అధికారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దీపాలు వెలిగించి శివునికి ముక్కులు చెల్లించారు. కార్తీకదీపం వెలుగుల్లో శివాలయం అత్యంత ఆకర్షణగా భక్తులకు కనిపించింది. కార్తీక మాస దీపారాధన ప్రజల ందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఈ సందర్భంగా ఈవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# నాణ్యమైన వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట నవంబర్ 15 ప్రజా జ్యోతి**

మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం నాడు పట్టణంలోని కొమ్మాయిగూడెం రోడ్డులో అక్కెనపల్లి నాగేష్ ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్%డ% డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె అరుణాదేవి, ఎండి, డీజీవో డాక్టర్.కే వేణుగోపాల్ హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు.

### 20 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ కె. అరుణా దేవి తో మెరుగైన వైద్య సేవలు

### నిర్వాహకులు అక్కెనపల్లి నాగేష్

వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కనపెల్లి నాగేష్ తెలిపారు. గర్భిణి మరియు స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు



డా..కే.అరుణాదేవి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు వైద్య సేవలు అందిస్తుందని



మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అన్ని రకాల రక్త మూత్ర,షుగర్, లిఫిడ్ ప్రొఫైల్,లివర్ ఫంక్షన్, థైరాయిడ్,ఎలక్ట్రోలైట్స్,డెంగ్యూ తదితర రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.వీరి వెంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గుత్తా నర్సిరెడ్డి,గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు ఉన్నారు.

# చిన్నారుల వైద్యం వికటించిన ఘటనపై అదనపు కలెక్టర్ విచారణ

### సిబ్బంది నిర్లక్ష్యం పై సమగ్ర విచారణ చేయిస్తాం

### పిల్లల ఆరోగ్యపరిస్థితి మెరుగ్గానే ఉంది,

### అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ

**నాగార్జునసాగర్ నవంబర్ 15 ప్రజాజ్యోతి**

ఏరియా కమల నెహ్రూ ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యం వికటించిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది,ఈ ఘటనపై అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ శనివారం సమీక్ష నిర్వహించారు

వివరాల్లోకి వెళితే నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఏరియా కమల నెహ్రూ ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యం వికటించి 12 మంది చిన్నారులు అశ్వస్వతకు గురయ్యారు, పిల్లలు సాయంత్రం ఇంజక్షన్ చేయించి ఇంటికి వెళ్లిన వెంటనే,రాత్రి 11 గంటల సమయంలో చిన్నారులకు కడుపునొప్పి వాంతులు కావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన తల్లిదండ్రులు,హుటా హుటిన హాస్పిటల్కు తరలించారని వారి తల్లిదండ్రులు తెలిపారు,ఈ ఘటనపై శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నరు,ఆ తరువాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్యపరిస్థితి మెరుగ్గానే ఉంది,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు,ఆస్పత్రి ఘటనపై కమిటీ వేశాం కమిటీ రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం పై సమగ్ర విచారణ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఇలాంటి





ఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపడతామని అన్నారు,ఈ కార్యక్రమంలో వారితోపాటు,డి సి హెచ్ ఓ మాతృ నాయక్,ఎం హెచ్ ఓ,శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రవి,జిల్లా టీబి ఆఫీసర్,కళ్యాణ్ చక్రవర్తి,ఆసుపత్రి సూపర్డెంట్,భాను నాయక్,వైద్య బృందం,పిల్లల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

### -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అలాంటి కమ్యూనిస్టుల చరిత్రను కాలం చెరపలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 నుండి 21 వరకు రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గద్వాల నుండి ప్రారంభమయ్యే ప్రచార



జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఎం బాల నరసింహులు పాల్గొంటారని, నవంబర్ 20న హుజూర్ నగర్ చేరుకుంటుందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం, సమానత్వం కోసం, దోపిడి, హింస నుండి కాపాడడం కోసం కమ్యూనిస్టుల ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలు జాతి ఏనాటికి మరువదు అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభలో కమ్యూనిస్టుల చరిత్రను ప్రజలకు యువతకు తెలియజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్,చేన్న గాని సైదులు,జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు,జక్కుల రమేష్,జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పల గట్టు బంగారు మైసమ్మ తల్లి దేవాలయంకు హైమాస్ట్ లైట్లు బహుకరించిన రావుల సైదమ్మ నాగయ్య దంపతులు


**మఠంపల్లి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండలం వర్ధాపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి,పెద్దమ్మ తల్లి,అంకమ్మ తల్లి గుడి అవరణలో మరియు మంచ్యా తండా గ్రామంలో దుప్పల గట్టు బంగారు మైసమ్మ తల్లి గుడి ముందు హైమాస్ట్ లైట్ల ను రావుల సైదులు (లేటు) జ్ఞాపకార్థం నారాయణమ్మ కుమారుడు రావుల నాగయ్య ధర్మ పత్నీ సైదమ్మ హైమాస్ట్ లైట్లను శనివారం బహుకరించారు.ఇట్టి హైమాస్ట్ లైట్లను గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా రావుల నాగయ్య మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధికి తన వంతుగా సహకారం చేశానని, గ్రామంలోని ప్రజలు,యువతీ యువకులు దేవాలయ అభివృద్ధికి తమ వంతు సాయసహాకరాలు అందించాలని చెప్పారు.గుడి ఆవరణలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల పలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మన బోయిన పెద్ద వీరయ్య,మద్దుల మల్లయ్య, స్వామి సైదయ్య,విశ్వనాధుల వెంకటేశ్వర్లు,పిఎసిఎస్ డైరెక్టర్ వల్లపు దాసు లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సైదయ్య, రాగి సైదాచారి,హుస్సేన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కోటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు దాసు సాయిలు,గుండు శ్రీను, గుమ్మడేల్లి చిన్న సైదులు,పెద్ద సైదులు,భాష,గుండు సైదులు, దొండపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాసులకు కక్కుర్తి పడి వేశ్య లాగా మారుతున్న డాక్టర్‌లు






### వచ్చి రాణి వైద్యం తోరోగుల ప్రాణాలు తీస్తున్నడాక్టర్ లు

### డాక్టర్ వృత్తి వదిలి పడుపు వృత్తి ఎంచుకోవాలని సూచిస్తున్న రోగులు ప్రజలు

### వేశ్య లాగా తయారైనా బోలెడు డబ్బులు వస్తాయని ప్రజల గుసగుసలు

### గాయత్రి ఆసుపత్రి లో భ్రూణహత్యలుఅక్రమ అబార్షన్ లు

### శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దయాగ్నోస్టిక్ సెంటర్ లో

### లింగ నిర్ధారణ పరీక్షలు

**భువనగిరి,నవంబర్ 15(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలో పోలీసులు అందుకున్న సమాచారంపై ఆధారపడి ప్రత్యేక %టాూ% బృందంతో కలిసి తేదీ, 07.07.2025 అర్ధరాత్రి గాయత్రి హాస్పిటల్ మరియు ఎస్ ఎల్ ఎన్ ఎస్,డయగ్నస్టిక్ సెంటర్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో, అక్రమ అబార్షన్లు మరియు భ్రూణ,హత్యలు జరుగుతు న్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో,సంబంధిత వైద్యులు మరియు సంస్థలపై %జతీ.చీశీ%.2 66/2025 కింద పీసీ %డ%పి ఎన్ డి టి %టాష్-%1994, ఎంప్టీపి %టాష్-%1971 మరియు సంబంధిత బి,ఎన్,ఎస్ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు.




పోలీసుల పంచనామా ప్రకారం,గాయత్రి హాస్పిటల్‌లో 4%-%5 నెలల,వయస్సు గల రెండు మృత పిండాలు రహస్యంగా పారవేయబడిన,స్థితిలో కనుగొనబడడ ం,నమోదు లేని వైద్యులు వైద్యం చేయడం, అనుమతులు మరియు రికార్డులు లేకుండా వైద్య సేవలు అందించడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి.అదేవిధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి డయగ్నస్టిక్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినందుకు, అక్కడి స్కానింగ్ మెషీన్ మరియు సంబంధిత రికార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పై విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్,మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులను సమగ్ర విచారణ చేయమని ఆదేశించారు,పై ఆదేశాలను మేరకు జిల్లా వైద్య మరియు శాఖ అధికారులు ఎస్,ఎల్,ఎన్,ఎస్,డయగ్నస్టిక్ సెంటర్ మరియు గాయత్రి హాస్పిటల్ రెండింటిలోనూ సమగ్ర విచారణ జరిపి పీసీ %డ %పి,ఎన్,డి టి,యాక్ట్ %-%1994, క్లినికల్ ఇష్టబ్లిష్మెంట్ యాక్ట్ %-%2010 మరియు ఎం టి పి యాక్ట్ %-%1971 నిబంధనలను ఉల్లంఘించిన అనేక తీవ్రమైన అంశాలు బయటపడ్డాయి. ముఖ్యంగా ఎస్ ఎల్ ఎన్ ఎస్ దయగ్నస్టిక్ సెంటర్‌లో ఫామ్ %-%ఎఫ్ రికార్డుల్లో,వందలాది లోపాలు, గర్భిణీ మహిళల వివరాలు నమోదు కాకపోవడం,రేడియాలజిస్ట్ సంతకాలు లేకపోవడం, ఆన్లైన్ మరియు ఫిజికల్ రికార్డుల్లో విశాలమైన తేడాలు గుర్తించబడినవి.గాయత్రి హాస్పిటల్‌లో నమోదు లేని వైద్యుడు ఇల్లీగల్ అబార్షన్స్ నిర్వహించడం, అనుమతి లేకుండా గర్భవిచ్ఛితి సేవలు అందించడం మరియు మృత పిండాలను రహస్యంగా పారవేయడం వంటి అత్యంత తీవ్రమైన ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ఈ నివేదికల ఆధారంగా రెండు సంస్థలకు వివరణ కోరుతూ షో%-%కాజ్ నోటీసులు జారీ చేయబడినవి.అయితే వారు సమర్పించిన వివరణలు చట్టపరంగా సంతృప్తికరంగా లేకపోవడంతో, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ (డి ఎల్ ఏ సి) మరియు జిల్లా స్థాయి అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ (డి ఎల్ ఏ ఏ సీ )సభ్యులు అందిన ఫిర్యాదులు,విచారణ నివేదికలు మరియు నోటీసులపై సమగ్రంగా చర్చించి,ఉల్లంఘనలు స్పష్టంగా నిర్ధారించారు. విచారణలో గుర్తించిన తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనల దృష్ట్యా, రెండు సంస్థల లైసెన్సులను రద్దు చేయాలని కలెక్టర్ కి సిఫార్సులు సమర్పించారు.కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ , యాదాద్రి భువనగిరి జిల్లా రెండు కమిటీల సిఫార్సులు మరియు సంబంధిత ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని, తాను కలిగిన చట్టపరమైన అధికారాలతో ఎస్ ఎల్ ఎన్ ఎస్ డైగ్నోస్టిక్ సెంటర్ భువనగిరి మరియు గాయత్రి హాస్పిటల్ భువనగిరి సంస్థల క్లినికల్ ఇష్టబ్లిష్మెంట్ యాక్ట్ %-%2010, ఎం టి పి యాక్ట్ %-%1971 మరియు పీసీ %డ%పి ఎన్ డి టి యాక్ట్ %-%1994 కింద ఉన్న అన్ని రిజిస్ట్రేషన్లు మరియు అనుమతులను తక్షణమే రద్దు చేస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేయడమైనది.కలెక్టర్ ,జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఏ ప్రైవేట్,ఆసుపత్రి,డయగ్నస్టిక్ సెంటర్ లేదా స్కానింగ్ సెంటర్ అయినా లింగ నిర్ధారణ పరీక్షలు,అక్రమ అబార్షన్ బ్రూణ,హత్యలు,అనుమతి లేని స్కానింగ్, లేదా నమోదు లేని వైద్యులు వైద్య సేవలు అందిస్తే, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే సంబంధిత సంస్థల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని కలెక్టర్ హెచ్చరించడం జరిగింది.




# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### ఏఐటియుసి మండల నాయకుడు సయ్యద్ రన్ మియా

**మఠంపల్లి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**



పత్రికల్లో తనపై లేని పోని అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఏఐటియుసి మఠంపల్లి మండల నాయకుడు సయ్యద్ రన్ మియా అన్నారు.శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల నుండి సిపిఎం పార్టీలో అదే విధంగా పార్టీకి అనుబంధంగా ఉన్న సిఐటియు సంఘంలో అవిశ్రాంతంగా కార్మికుల పక్షాన పోరాటం చేశానని తెలిపారు.సిపిఎం పార్టీ కోసం తన ఆస్తులను పోగొట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.మఠంపల్లి మండలంలోని సిపిఎం పార్టీలో ఉన్న కొందరు నాయకులు తన ఎదుగుదలను ఓర్వలేక సాగనంపారని తెలిపారు.సిపిఎం పార్టీలో అలాగే సీఐటీయూ సంఘంలో ఉన్న కొందరు నాయకులు పార్టీని తమ కుటుంబ పార్టీ లాగా భావించి ఏకపక్షంగా కుటుంబ సభ్యులను, బంధువులను అధ్యక్షుడిగా నియమించుకుంటూ నియంతృత్వ పోకడలను అనుసరిస్తూన్నారని మండిపడ్డారు.పార్టీ,సంఘం పేరు చెప్పుకుంటూ కార్యక్రమాల కోసమని దందాలు చేస్తున్నారని వాఖ్యానించారు.ఈ నాయకులు చేస్తున్న అరాచకపు కార్యకలాపాల గురించి గతంలో జిల్లా నాయకత్వాన్ని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు.తనపై చేసిన ఆరోపణలకు ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని అన్నారు.

# కొండపై భద్రత ఏర్పాట్లను పరిశీలించిన టెంపుల్ ఈవో. వెంకట్రావు



**యాదగిరిగుట్ట నవంబర్ 15(ప్రజా జ్యోతి):**

కార్తీక మాసం నేపథ్యంలో యాదగిరిగుట్టకు తరలివచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా శనివారం టెంపుల్ ఈవో ఐఏఎస్ అధికారి వెంకట్రావు కొండపై భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్తీక మాసము ఏకాదశి సందర్భముగా మహిళా భక్తులకు వాయినాలు అందజేశారు. అనంతరం శ్రీ స్వామివారి వెండి మొక్కు జోడు సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో వెంట ఆలయ ప్రధాన అర్చకులు అధికారులు సిబ్బంది ఉన్నారు.



# రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..

**జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు**

**సమావేశానికి హాజరైన భట్టి, మహేశ్ గౌడ్**

**జూబ్లీహిల్స్ విజయం, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ**

**త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపైనా చర్చ**

**హైదరాబాద్,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధి ంచిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరి ంచుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గూండాయిజం చేస్తున్న కాంగ్రెస్

**ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే**

**పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం**

**మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదు**

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చ రించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగి ంపుతోనే ఎవరిది అహం కారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సా ధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమ యంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

# హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

**పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ**

**కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు**

**జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆ ర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అల వాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సం బంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీ శ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యో గాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

# తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

**హైదరాబాద్,**

తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు.విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# గుర్తుతెలియను వాహనం ఢీకొని కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు.

**నాగారం,నవంబర్ 15 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా హెచ్.పి పెట్రోల్



బంకు సమీపంలో గుర్తుతెలియను కారు ఢీకొని విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితేవరాల్లోకి వెళితే స్థానికులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన సమాచారం మేరకు తిరుమలగిరి వైపు నుండి అతివేగంగా వస్తున్న గుర్తుతెలియని కారు సూర్యాపేట వైపు నుండి వస్తున్న బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనం %ఝా 05 జుణ% 9452 నెంబర్ గల బైకును ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలు అయ్యాయి.అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కమల్ ను కారు వేగంగా ఢీకొనడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూర్యాపేట హాస్పిటల్ కి తరలించినట్టు తెలుస్తుంది.ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని కారును పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# బీహార్ ఎన్నికల ఫలితాలు నమ్మశక్యంగా లేవు

**సమీక్ష తర్వాత చట్టపరంగా ముందుకు వెళ్తాం**

**ఈ ఫలితాలపై ఇండియా కూటమి కలిసికట్టుగా చర్యలకు ఉపక్రమిస్తుంది**

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్**

**హైదరాబాద్,**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం నమ్మశక్యంగా లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివా సంలో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫలితాలను విశ్లేషించి, సమీక్షిస్తామని తెలిపారు. అనంతరం చట్టపరంగా ముందుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు.బీహార్ ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి కలిసికట్టుగా చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ విషయమై ఇప్పటికే ఆర్జేడీ నాయకుడు తేజస్వి యా దవ్‌ను సంప్రదించినట్లు తెలిపారు. బీహార్‌లో ఓటమి నేపథ్యంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ... ఖర్గే నివాసంలో సమావేశం నిర్వహించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈసారి 6 సీట్లకు పరిమితమైంది.